www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 4 ఆగస్టు 2025
5





## బాబూ.. నిరుద్యోగ భృతి ఎప్పుడు? : డివైఎఫ్ఐ

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** నిరుద్యోగ యువతకు ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన నిరుద్యోగ భృతి ఎప్పుడూ బాబూ అంటూ ముఖ్యమంత్రిని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్ని, వీరనాల శివకుమార్ సిఎంను సూటిగా ప్రశ్నించారు. ఆదివారం యుటిఎఫ్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ నిరుద్యోగ యువతకు రూ.3వేలు నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఇంత వరకు ఆ ఊసే లేదన్నారు. ఇప్పటికే నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక కోచింగ్ సెంటర్లలో సంవత్సరాలు తంబడి కోచింగ్ తీసుకుంటున్నారని తెలిపారు. ఆర్థిక భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. అటువంటి వారికి భృతి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం లో చివరి ఏడాది నిరుద్యోగ భృతి ఇచ్చారని తెలిపారు. మళ్ళీ ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనబడుతుందని చెప్పారు.

# పేదలకు భూ పంపిణీ చేస్తేనే నిజమైన అభివృద్ధి

**- సెప్టెంబర్ 8, 9,10వ తేదీల్లో కడపలో వ్య.కా.స. జాతీయ కౌన్సిల్ సమావేశాలు**

**- ఎఐఎడబ్ల్యూయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పిలుపు**



మాట్లాడుతున్న ఎఐఎడబ్ల్యూయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

భూమిలేని పేదలకు ప్రభుత్వం భూ పంపిణీ చేస్తేనే నిజయమైన అభివృద్ధి సాధ్యమవతుందని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ 8,9,10వ తేదీలలో కడపలో నిర్వహించనున్నామని చెప్పారు. ఆదివారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'భూ పంపిణీ-సాగునీరు-పారిశ్రామిక అభివృద్ధిపై'అనే అంశంపై జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన రాష్ట్ర సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో 5 శాతం భూస్వాముల వద్ద, 6 లక్షల ఎకరాల భూమి బందీగా ఉందని పేర్కొన్నారు. 5 లక్షల కుటుంబాల వద్ద ఒక ఎకరం భూమి కూడా లేదని తెలిపారు. వ్యవసాయ కార్మికుల మద్యం కొనుగోలు వల్ల ప్రభుత్వానికి రూ.30 వేల కోట్లు ఆదాయం వస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదానీ, అంబానీలకు రూ.20 లక్షల కోట్లు ఆదాయం పెంచారని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు రూ. 200 కూడా పెంచలేదని తెలిపారు. కేరళ ఎల్‌డిఎఫ్. ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు రోజువారి కూలి వెయ్యి రూపాయలు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 12 సంవత్సరాలుగా భూ పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వం భూ పంపిణీ చేసేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 7 మండలాలలో, 20 గ్రామాల్లో ఎర్రజెండాలు నాటి భూ పోరాటాలు ప్రారంభించాలని చెప్పారు. కౌన్సిల్ సమావేశాలకు దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి 200 మంది జాతీయ నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కేరళ, బెంగాల్, త్రిపుర, తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు కూడా హాజరవుతారని చెప్పారు. 'ఉంటే ప్రభుత్వ భూముల్లో ఉంటాం. లేకుంటే జైల్లో ఉంటాం' అనే నినాదంతో వ్యవసాయ కార్మికులందరూ గ్రామ, గ్రామాన దండుగా ఐక్య భూ పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల పైన పెను భారాలు వేసి అధిక భాగం అంబానీ, ఆదానీలకు దోచిపెట్టి, ప్రజలకు స్వల్పంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఇది పరోక్ష దోపిడీ పద్ధతి దాకా అని ప్రశ్నించారు. జిల్లాలో మొదటి విడతగా 7 మండలాలలో, 20 గ్రామాలలో భూ పోరాటాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ.ఎం.సుబ్బమ్మ, దారుల సంఘం జిల్లా నాయకులు వి.పి.బయన్న, వి.శివ నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.చిన్ని, వి.శివకుమార్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.వెంకటేష్, కార్మిక, ఉపాధ్యాయ, ఉద్యోగ, మహిళ, యువజన, విద్యార్థి, సంఘాల నాయకులు ప్రసంగించారు.

# లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

**ఏటా రూ.514 కోట్లు చెల్లింపులు**

**ట్రెజరీ డిడి ఎం.ఎస్. వెంకటేశ్వర్లు వెల్లడి**

**ప్రజాశక్తి- కడప ప్రతినిధి**






**జిల్లాలోని పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ల ద్వారానే పెన్షన్స్ చెల్లింపుల వ్యవస్థ నడుస్తోంది. త్వరలో ఇపిపిఓ వంటి ఎలక్ట్రానిక్ వ్యవస్థ అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఉన్నతస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని డ్రాయింగ్ ఆఫీసర్లు ఉద్యోగుల ఇఎల్స్, జిపిఎఫ్ బ్యాలెన్స్ వివరాలు, ఎస్‌సి కమ్యూనిటీలో కేటగి రీలను నిధి పోర్ట ల్‌లో అప్‌డేట్ చేయాలి. సిఎఫ్ఎంఎస్ అమలు నేప థ్యంలో ట్రెజరీ అధికా రులపై అదనపు భారం పడింది. దీనికితోడు ఆర్టీసీ ఉద్యోగులు సైతం ట్రెజరీ పరిధిలోకి రావడంతో భారం రెట్టింపైంది. దీనికి తోడు వైద్య ఆరో గ్యశాఖ కూడా ప్రభుత్వ పరిధిలో రానున్న నేపథ్యంలో మరింత భారంగా మారే అవకాశం కనిపిస్తోందని పేర్కొంటున్న ట్రెజరీస్ డిడి యం.ఎస్ వెంకటేశ్వర్లుతో ముఖాముఖి...**

**ఇపిపిఓ విధానం అంటే ఏమిటి?**

ఇపిపిఒ (ఎలక్ట్రానిక్ పెన్షన్ ఆర్డర్) అంటారు. ఇప్పటివరకు సిఎఫ్ ఎంఎస్ ద్వారా పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. సిఎఫ్ఎంఎస్ స్థానంలో ఇపిఒఒ వ్యవస్థ అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈమేరకు రాష్ట్ర స్థాయిలో కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. ఇది నెల నుంచి రెండు నెలల వ్యవధిలో మెయిల్ ఆధారిత చెల్లింపుల విధానాన్ని కలిగి ఉండే అవ కాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ట్రెజరీల జాబ్‌చార్టు గురించి తెలపండి?**

ట్రెజరీ కార్యాలయాలు ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షనర్ల చెల్లింపులు, వాటి రికార్డులను నిర్వహించడం, కొత్తగా చేరిన ఉద్యోగులకు ఐడి, ఇతర రికార్డులను నిర్వహించడం, పీడీ అకౌంట్ల నిర్వహణ, స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ, ఆప్కోస్, కాంట్రాక్టు, క్లాస్- 4 ఉద్యోగుల సమస్యలను పరిష్కా రానికి కృషి చేయడం జరుగుతుంది.

**సబ్‌ట్రెజరీ కార్యాలయాలెన్ని?**

తొమ్మిది సబ్‌ట్రెజరీ కార్యాలయాలున్నాయి. కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, ముద్దనూరు, కమలాపురం, పులివెందుల, బద్వేల్, సిద్ధవటం, ప్రాంతాల్లో ఉన్నాయి.

**ఉద్యోగుల వివరాలు చెప్పండి?**

జిల్లాలో 22 వేల మంది ఉద్యోగులు, 18 వేల మంది పెన్షనర్స్ ఉన్నారు. ప్రతి నెలా సదరు ఉద్యోగుల జీతభత్యాల, పెన్షన్స్, వంటి ఇతర చెల్లింపులు ప్రక్రియ నడుస్తోంది. వీటితోపాటు రిటైర్డు ఉద్యోగుల బకాయిలు, గ్రాట్యూటీ చెల్లింపులను చేయడం గమనార్హం.

**ట్రెజరీ చెల్లింపుల గురించి తెలపండి?**

ఏటా ట్రెజరీశాఖ ద్వారా రూ.514 కోట్లు మేర ఉద్యోగుల జీత భత్యాలు, పెన్షనర్లకు సంబంధించి పెన్షన్ల రూపంలో చెల్లింపులు చేయడం జరుగుతోంది. డిఎలు, పిఆర్‌సిని అమలు చేస్తే పెరిగే అవకాశం ఉంది.

**పీడీ అకౌంట్లు కలిగిన డిపార్టుమెంట్లు ఎన్ని?**

జిల్లాలో 10 శాఖల వరకు ఉన్నాయి. ఇందులో వైద్య ఆరోగ్య శాఖ, డ్వామా, స్పోర్ట్ స్కూల్, యూనివర్శిటీ, ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ సహా ఇతర శాఖల పరిధిలోని ఉద్యోగులు ఉన్నారు. వీటి పరిధిలోని ఉద్యోగు లకు పీడీ అకౌంట్ల ద్వారా జీతభత్యాలు చెల్లింపులు చేయడం జరుగుతుంది.

**ఆప్కోస్ ఉద్యోగుల పరిస్థితేమిటి?**

ఆప్కోస్ ఉద్యోగులకు సంబంధించి ఎటువంటి సమాచారం లేదు. జిల్లాలో ఆప్కోస్ కింద 3,600 మంది, ఔట్‌సోర్సింగ్ కింద 1100, కాంట్రాక్టు ఉద్యోగులు 2,000 మంది వరకు ఉన్నారు. ఈనెల వరకు యథావిధిగానే జీతభత్యాలు అందించే అవకాశం ఉంది.

# ఖరారుకానీ టిడిపి అభ్యర్థి అయినా..

**- పోటాపోటీగా రెండు గ్రూపుల నాయకులు ప్రచారం**



ఒంటిమిట్టలో ప్రచారం చేస్తున్న ఇరు గ్రూపులకు చెందిన నాయకులు

**ప్రజాశక్తి - ఒంటిమిట్ట**

ఇప్పటి వరకు ఒంటిమిట్ట టిడిపి జడ్‌పిటిసి అభ్యర్థి ఎవరిని అధిష్టానం ఖరారు చేయలేదు. అయితే టిడిపిలో రెండు గ్రూపులుగా నాయకుల ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. ఆదివారం ఉదయం రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఒంటిమిట్టలో ఇంటింట ప్రచారం చేశారు. ఇదే సమయంలో టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, సీనియర్. టిడిపి నాయకులు మామిళ్ళ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో టిడిపి తరపున నామినేషన్ దాఖలు చేసిన బొడ్డే వెంకటరమణ నాయుడు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన అనుచర గ్రూపు ఆదివారం మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిశారు. ఒంటిమిట్ట వైసిపి తరపున ఇర్గం రెడ్డి సుబ్బారెడ్డి పోటీ చేస్తూ ఉండడంతో రెడ్డికి రెడ్డి అనే కాన్సెప్ట్‌తో జగన్మోహన్ రాజు రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వారిని పోటీలో నిలబెట్టాలని ఆలోచన చేస్తున్నారు. అందువల్లనే శనివారం సాయంత్రం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు యువ నాయకులు ముద్దు కృష్ణ రెడ్డి, కుమారి శివారెడ్డి 'జగన్మోహన్ రాజు నాయకత్వం వర్ధిల్లాలి,, అంటూ నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ వీడియో రిలీజ్ చేశారు. ఒంటిమిట్ట జడ్‌పిటిసిని కైవసం చేసుకుని నారా లోకేష్‌కు గిఫ్ట్‌గా ఇస్తామని హల్‌చల్‌చేశారు. వీరిద్దరు కూడా టిడిపి తరుపున నామినేషన్ వేశారు. ఇది ఇలా ఉంటే రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి మేడ విజయశేఖర్‌రెడ్డిడ, టిడిపి సీనియర్ నాయకులు కొమర వెంకట నరసయ్య ఆధ్వర్యంలో బొడ్డే వెంకట రమణ నాయుడును బలపరుస్తున్నారు వీరందరూ కూడా అధిష్టానం ఎవరికీ పార్టీ బి ఫారమ్ ఇచ్చినా కలిసికట్టుగా విజయం పార్టీకి చేకూర్చుతామని ప్రకటన మాత్రం ఇస్తున్నారు టిడిపి అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా గుర్తిస్తుందో వేచి చూడాలి

# వేతనాలు పెంచకపోతే ఉద్యమిస్తాం

**అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మ**




మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

అంగన్వాడీ కార్మికులకు వేతనాలు పెంచకపోతే ఉద్యమిస్తామని ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మ హెచ్చరించారు. ఆదివారం అంగన్వాడీ జిల్లా విస్తృత సమావేశం యూటిఎఫ్ కార్యాలయంలో ఆర్.లక్ష్మిదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ మాట్లాడుతూ 2024, జులైలో వేతనాలు పెంచాలన్నారు. అప్పటి ప్రభుత్వం వేతనాలు పెంచుతామని పెంచలేదన్నారు. తప్పని పరిస్థితుల్లో 2024లో 42 రోజుల పాటు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని సమ్మె నిర్వహించామని పేర్కొన్నారు. వేతనాలు పెంచకపోవడం వల్ల ఆ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని పిలుపు ఇవ్వడంతో వైసిపి ప్రభుత్వం గద్దె దగాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు, కానీ సంవత్సరం దాటిన వేతనాలు పెంచలేదన్నారు. వేతనాలు పెంచకపోగా యాప్‌ల పేరుతో వేధింపులకు, ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. యాప్‌ల పేరుతో పనిచేయని సెల్లులను తిరిగి వెనక్కి ఇవ్వాలని పిలుపునిచ్చారు. కొత్తవి ఇచ్చేంత వరకు ఈ యాప్‌లతో పని చేయడం సాధ్యం కాదని చెప్పారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచకపోతే ఉద్యమం తప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి, జిల్లా కోశాధికారి ఎం.పి.అంజలీదేవి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, బి.మనోహర్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సావిత్రి, విజయ, చంటమ్మ, కవిత, శైలజ, రామసుబ్బమ్మ, రాజేశ్వరి జ్యోతి, కుసుమ, శాంతి, వెంగమాంబ, రమాదేవి, శాంతి కృష్ణవేణి, కోటేశ్వరి, దస్తగిరమ్మ, రేణుక, లావణ్య, ప్రభావతి, సుబ్బలక్ష్మి, అనురాధ, అరుణ, వసుంధర, సుబ్బలక్ష్మి,, విజయ, జ్యోతి,అంగన్వాడీ నాయకులు, టీచర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**ప్రజాశక్తి - బద్వేలు :** హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు. ఆదివారం 12వ వార్డు కౌన్సిలర్ శ్రీకృష్ణ అధ్యక్షతన శివనగర్‌లో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ ఇచ్చామని చెప్తున్న ప్రభుత్వం మరో పక్క 5 లక్షల మంది లబ్ధిదారులను తగ్గించారని చెప్పారు. 50 సంవత్సరాలుపై బడిన బడుగు బలహీన వర్గాలకు ఇస్తామన్న పెన్షన్ ఏమైందని సూటిగా ప్రశ్నించారు. 50 సంవత్సరాలుపై బడిన వారు సుమారు 15 లక్షలు మంది ఉంటారని వీరి అందరికీ పెన్షన్ ఇవ్వకుండా సంవత్సర కాలం నుంచి మోసం చేశారని తెలిపారు. రైతు భరోసా రూ. 20 వేలు అని చెప్పి ఇప్పుడేమో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బుతో కలిపి అంటున్నారు. అది కూడా గత సంవత్సరం పూర్తిగా ఎగనామం పెట్టారని వాపోయారు. మన ప్రభుత్వంలో 53 లక్షల మంది లబ్ధిదారులు ఉంటే ఇప్పుడేమో 46 లక్షలు మందికి లబ్ధిదారులను తగ్గించారని సుమారు 7 లక్షల మందికి మోసం చేశారు అని తెలిపారు. ప్రతి మహిళకు నెల కు రూ.1500 ఇస్తామని ఇప్పుడేమో పూర్తిగా ఇది అసాధ్యం అని అంటున్నారు. అలివి కానీ హామీలు 143 వరకు ఇచ్చి ఇపుడేమో పూర్తిగా తుంగలో తొక్కారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు సునీల్, జిల్లా కార్యదర్శి నాగేశ్వర్ రావు,నాయకులు మౌలాలి, పల్లె సుబ్బారెడ్డి, జయరాం, ముర, ఇతర ముఖ్యమైన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి - కడప అర్బన్**




మాట్లాడుతున్న ఉద్యోగుల సంఘం నాయకులు

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తామని ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎ. రఘు రామనాయుడు పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 'రండి-టీ తాగుతూ మాటాడుకుందాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు, వారికి రావాల్సిన బకాయిలు వంటి సమస్యలపై రండి టీ తాగుతాం కార్యక్రమం ద్వారా 3 నెలల పాటు జిల్లాలో చర్యలు నిర్వహిస్మాన్నారు. ఈ 3 నెలల కాలంలో వారానికి ఒక సమస్యపై చర్చిస్తామని చెప్పారు. సమస్యలన్నీ క్రోడీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్, కృష్ణ ప్రసాదు, జిల్లా కార్యదర్శి జె.సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, బి.వి.చంద్రశేఖర్, కోశాధికారి సతీష్ కుమార్, నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి సతీష్, తాలూకా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** కడప నగరం శివార్లలో ఉన్న క్రీడా పాఠశాల అవసరాలు, సమస్యలు, క్రీడాకారుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని శాప్ డైరెక్టర్లు రమణారావు, రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఆదివారం క్రీడా పాఠశాలను తనిఖీ చేసిన అనంతరం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా పాఠశాలలో కొన్ని లోపాలను గుర్తించామని తెలిపారు. ముఖ్యంగా క్రీడాకారుల వసతి, మెనూ ప్రకారం పౌష్టికాహారం, మైదానాలు, అవసరాలను తెలుసుకున్నామని చెప్పారు. క్రీడలకు అవసరమైన వసతులను సమకూర్చేందుకు నిధులు కేటాయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. అవసరమైన నిధులను తెచ్చి క్రీడాకారుల వసతులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు.



ఫర్నీచర్ షోరూంను ప్రారంభిస్తున్న చంద్ర ఓబుల్‌రెడ్డి

## రాయల్‌ఓక్ ఫర్నీచర్ షోరూం ప్రారంభం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

రాయల్ ఓక్ బ్రాండ్ ఫర్నిచర్ స్టోర్‌ను కెఎస్ఆర్ఎం కళాశాల ఎండి డాక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం బిల్టప్ సర్కిల్ వద్ద సుమారు 19,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రముఖ బ్రాండు రాయల్‌ఓక్ ఫర్నీచర్ స్టోర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాయల్‌ఓక్ బ్రాండుకు గొప్ప ఆదరణ ఉందని చెప్పారు. కడప పరిసర ప్రాంత ప్రజలకు వారి ఫర్నీచర్ అవసరాలకు చక్కని పరిష్కారాలను చూపిస్తుందని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక స్టోర్ ఆవిష్కరణ కార్యక్రమంనకు రాయల్‌ఓక్ ఇన్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ సుబ్రహ్మణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ మదన్ సుబ్రహ్మణ్యం, కిరణ్ చబారియా, తమ్మయ్య కొటేరా, వినోద్, ఆంధ్ర, తెలంగాణా రాయల్‌ఓక్ హెడ్, ఫ్రాంచైజీ యజమానులు నాని, మోనికా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సువిశాలమైన రాయల్‌ఓక్ బ్రాండు స్టోర్ లో ఇంటిని అందంగా, విలాసవంతంగా, గొప్పగా ప్రతిబింబించు విధంగా, కార్యాలయాలకు అవసరమైన అన్ని రకాల లివింగ్ రూమ్, డైనింగ్ హాల్, బెడ్ రూమ్, కిచెన్ రూమ్, వెలుపల వేసుకునే ఫర్నీచర్, ఆఫీసు ఫర్నీచర్ మొదలైనవి ఇప్పుడు కడప పరిసర ప్రాంతాల వారికి ఆకర్షణీయమైన ధరలలో లభిస్తాయని పేర్కొన్నారు. వారి ఫర్నీచర్ కలలను సాకారం చేస్తుందని తెలిపారు. రాయల్‌ఓక్ స్టోర్ ను అందంగా రూపుదిద్దటమే కాక ఇక్కడ కంట్రీ కలెక్షన్, ఫర్నీచర్‌తోపాటు అమెరికా, ఇటలీ, మలేషియా వంటి దేశాలను తెచ్చిన అత్యున్నత నాణ్యమైన ఫర్నీచర్ రకాలను అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

## చెత్త పన్ను వసూలులో అసలు దోషులెవరో చెప్పాలి

**ప్రజాశక్తి - కడప :** చెత్త పన్ను వసూలులో కింది అధికారులను మాత్రమే బాధ్యులను చేశారని అసలు దోషులు ఎవరని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, 47 వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెత్త పన్ను వసూలు చేయడం మొదలు పెట్టినప్పుడు కనీసం పాలకవర్గం అనుమతి తీసుకోలేదని అప్పటి పాలకవర్గం సభ్యులు అయిన తాము ప్రెస్ మీట్ పెట్టి వసూలు చేయకూడదు అని చెప్పామని చెప్పారు. రూ. 5 మాత్రమే వసూలు చేయాలి అని తీర్మానంచేసి ప్రభుత్వానికి పంపామని చెప్పారు. కానీ అప్పటి అధికారులు తమ తీర్మానాలు అమలు చేయకుండా వారిష్టం వచ్చినట్లు వసూలు చేశారన్నారు. ఆము కూడా తప్పుపట్టామని చెప్పారు. తరువాత కూటమి ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేసింది అన్నారు. కానీ దానికి సంబంధిచిన ఉత్తర్వులు చాలా రోజులకు ఇచ్చారని తెలిపారు. చెత్త పన్ను వసూలులో జరిగిన అక్రమాలపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. సోమవారం నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## 'సీమ' అభివృద్ధి వ్యతిరేకి చంద్రబాబు

**ప్రజాశక్తి - కడప :** రాయలసీమ అభివృద్ధికి వ్యతిరేకి చంద్రబాబు నాయుడు అని వైసిపి సీనియర్ నాయకులు సంబటూరు ప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1997 సంవత్సరం నాటి సిఎం చంద్రబాబు నాయుడు గాలేరు- నగరి సుజల స్రవంతి( జిఎన్ఎస్ఎస్) గండికోట ప్రాజెక్టుకు శ్రీకృష్ణ కమిటీ వేసి సాధ్యం కాదని నివేదిక ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి, మైసూరారెడ్డి పాదయాత్ర చేసి ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తే ఆ జిఒను రద్దు చేశారన్నారు. 1998లో ఎన్నికల సమ యంలో గండికోటకు శంకుస్థాపన చేసి 2004 వరకు ఒక రూపాయి ఖర్చుపెట్టిన పాపాన పోలేదన్నారు. తర్వాత 2004లో ముఖ్యమంత్రి అయిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పోతిరెడ్డిపాడు 44వేల క్యూసెక్కులు సామర్థ్యం పెంచి, పోతిరెడ్డిపాడు, గండికోటకు 100 శాతం పూర్తి చేసి వెలుగల్లు, హంద్రీనీవా, బ్రహ్మం సాగర్, పైడిపాలెం, సర్వరాయ సాగర్ మొదలగు ప్రాజెక్టులు 90 శాతం పూర్తి చేశారన్నారు. 2014 నుండి 2019 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు కుప్పానికి నీళ్లు తీసుకువెళ్లలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కుప్పంకు నీళ్లు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా తీసుకువచ్చారన్నారు. .

## సిద్దవటం ఎన్‌జిఒ ఎన్నికలు ఏకగ్రీవం

**ప్రజాశక్తి-కడప అర్బన్**



నూతన కార్యవర్గంతో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు

సిద్దవటం తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవ మయ్యాయి. ఎన్నికల అధికారిగా టి.తిమ్మా రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి వి.పోల్ రెడ్డి, పరిశీలకులుగా డి.రవి కుమార్ నియమితులయ్యారు. ఆదివారం ఎన్‌జిఒ కార్యాలయంలో సిద్దవటం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. ముఖ్య అతిధిలుగాజిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు విచ్చేశారు. ఎన్నికల అధికారి టి.తిమ్మరెడ్డి మాట్లాడుతూ సిద్దవటం యూనిట్ తరపున మొత్తం 12 మంది కార్యవర్గ సభ్యులు నామినేషన్ వేయాల్సి ఉండగా ఒక్కొక్కరు చొప్పున మాత్రమే వేశారు. ఎన్నికల అధికారి 12 స్థానాలకు ఒక్కొక్కరు రావడంతో పోటీ లేకుండా అందరూ ఏకగ్రేవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా జె.సుబ్బారాయుడు, సహా అధ్యక్షులుగా వై.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా యానాదయ్య, పి.భాస్కర్ రెడ్డి, పి.శారదా(ఉమెన్), కె.పవన్ కుమార్, కార్యదర్శిగా సి.హైమావతి, జాయింట్ సెక్రటరీస్‌గా ఎస్.అంజనమ్మ, బి.సల్మాన్‌రాజు, పి.లక్ష్మి నరసమ్మ (ఉమెన్),పి.వెంకటరమణ, కోశాధికారిగా పి. నాగేశ్వరరావు ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కార్యవర్గం మూడు సంవత్సరాలు కొనసాగుతుందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ పెండింగ్ డిఎలు, పిఆర్‌సి, సరెండర్ బిల్లులు, మెడికల్ డిపార్ట్‌మెంట్ ఎఫ్‌టిఏ బిల్లులు త్వరలో రాష్ట్ర సంఘం ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి. శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి నిత్య పూజయ్య, నగర ఉపాధ్యక్షులు పద్మనాభం పాల్గొన్నారు.

## వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా సునీత

**ప్రజాశక్తి - కడప**

వైసిపి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా సునీత నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, నగర మేయర్ సురేష్ బాబును ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు సునీత రెడ్డిని శాలువాతో సత్కరించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని, వారి సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, నగర కార్యదర్శి మాస్టర్ అహ్మద్, బన్న, సుబ్బారెడ్డి, నజీర్ పాల్గొన్నారు.

## మురుగు కాల్వల్లో మొక్కలు తొలగించాలి

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** కాల్వలకు అనుకుని చెత్త వేయడం, పూర్తిగా బండలు వేయడం, మొక్కల వేర్లు మురుగు కాల్వలోకి చొచ్చుకుపోవడంతో బాగా దెబ్బతిన్నాయి. ఫలితంగా మురుగు నీరు స్తంభించి పోయింది. తక్షణమే మొక్కలను తొలగించాలని కార్మికులు కోరుతున్నారు. కడప కార్పొరేషన్‌లోని శంకరాపురం 8వ డివిజన్ పరిధిలోని శ్వేత హాస్పిటల్, సుబ్బారెడ్డి నర్సింగ్‌హోంకు మధ్యలో ఉండే వీధిలో మురుగు కాలువల్లో మొక్కలు మొలిచాయి. . అక్కడక్కడ కాలువల్లో చెత్త వేయడం, వాటిపై మొక్కలు పెరిగి వేళ్లు కాల్వలోకి వెళ్లి పాడయ్యాయి. పైగా కాల్వలపై బండలు ఇంటి ముందు వేయడం వల్ల మురికి కాల్వలు అక్కడ అక్కడ పూర్తిగా పడిపోయాయి. ఫలింగా మురుగు కాల్వలో మురుగునీరు నీరు సరిగా పోనందున దుర్గంధ భరితమైన చెడు దురువాసన వస్తుంది. సీజనల్ వ్యాధులు వస్తున్నాయి. ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయం శానిటరీ కార్యదర్శికి తెలిపినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మట్టిలో మాణిక్యాలు కెజిబివి విద్యార్థులు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

మట్టిలో మాణిక్యాలు కెజిబివి విద్యార్థులు డిప్యూటీ డైరెక్టర్ దేవరాజు అన్నారు. ఆదివారం నగరంలోని గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో కడప గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ దార్ల రూత్ ఆరోగ్య మేరి అధ్యక్షతన తొమ్మిది జిల్లాల నుంచి వచ్చిన కెజిబివిలలో పని చేస్తున్న ఫిజిక్స్, కెమిస్ట్రీ ఉపాధ్యాయులకు 5 రోజులు పాటు నిర్వహిస్తున్న గుర్తింపు శిక్షణ తరగతుల ప్రారంభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ కెజిబివిలలో చదువుతున్న విద్యార్థులకు సేవ చేయడం మన అదృష్టమన్నారు. వెనక పడడం అంటే రెండు రకాలు ఒకటి చదువులో వెనకబడడం, రెండు ఆర్థికంగా వెనుకబడడం అన్నారు. ఇలా వెనుకబడిన విద్యార్థులకు ఒక గైడ్‌గా, ఒక కౌన్సిలర్‌గా, ఒక తల్లిగా, ఒక తండ్రిగా, కెరీర్ గైడెన్స్, సర్వం ఉపాధ్యాయులే అన్నారు. చదువులో వెనకబడిన వారిని ప్రోత్సహించి, వారికి విద్యా బుద్ధులు నేర్పించి ఉన్నత స్థితికి తీసుకుని వచ్చే వారే నిజమైన ఉపాధ్యాయులు అన్నారు. ఈ శిక్షణా తరగతుల ద్వారా మెరుగైన విద్యా ప్రమాణాలను, విద్యా నైపుణ్యాలను నేర్చుకుని పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప నిత్యానంద రాజులు మాట్లాడుతూ చక్కటి సౌకర్యాలతో ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని తెలిపారు. శిక్షణా తరగతుల ద్వారా మరికొన్ని కొత్త విషయాలను నేర్చుకుని మీ తరగతి గదులలో వినియోగించి విద్యార్థులకు మరి కాస్త బూస్ట్ ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. పదవ తరగతి లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో కడప సెక్టోరియల్ అధికారులు వీరేంద్రరావు, ప్రేమ కుమారి, సంజీవరెడ్డి, 21 మంది రిసోర్స్ పర్సన్స్, కడప సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.


భోగ అశోక్‌ను అభినందిస్తున్న మేధా విద్యాసంస్థల యాజమాన్యం

## ఆర్మీ ఉద్యోగానికి మేధా డిఫెన్స్ అకాడమీ విద్యార్థి ఎంపిక

**ప్రజాశక్తి - చాపాడు**

మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీలో ఆర్మీ ట్రైనింగ్ తీసుకుంటున్న భోగ అశోక్‌కుమార్ శుక్రవారం తమిళనాడు ఊటీలో జరిగిన స్పోర్ట్స్ కోట ఆర్మీ ఎంపికలకు హాజరై ఫిజికల్ టెస్ట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి ఆర్మీ ఖర్ద్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సెప్టెంబర్ నెలలో ఎంఆర్‌సి రెజిమెంట్‌లో ఆర్మీ ట్రైనింగ్ తీసుకోనున్నారు. ఈ విజయం పట్ల మేధా విద్యా సంస్థల చైర్మన్ చెన్నంశెట్టి నరసింహులు, వైస్ చైర్మన్ లక్ష్మీనరసింహా లోకేష్, ఆర్మీ ట్రైనర్ స్పోర్ట్ అనిల్‌కుమార్, ప్రిన్సిపల్ విజయ్‌కుమార్, మేధా డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు, బోధనేతర సిబ్బంది అశోక్‌ను అభినందించారు.

## వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రెటరీగా దస్తగిరి

**ప్రజాశక్తి - చాపాడు**



వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ జాయింట్ సెక్రెటరీగా మండల పరిధిలోని కుచ్చుపాప గ్రామానికి చెందిన గూడూరు మహమ్మద్ దస్తగిరిని నియమించారు. ఆ మేరకు శనివారం వైసిపి రాష్ట్ర కార్యాలయం నుండి జాబితా విడుదల చేశారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గతంలో సోషల్ మీడియా మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్‌గా చిత్తశుద్ధితో బాధ్యతలు చేపట్టడం వల్ల తనపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయిలో సోషల్ మీడియాలో అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు.

## రేపు ఐటిఐలో జాబ్‌మేళా

**ప్రజాశక్తి - ముద్దనూరు**

కడప కొప్పర్తి సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ఎయిల్ డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో తేదీ రహదారిలోని గజ్జల చిన్న రంగారెడ్డి మెమోరియల్ ఐటిఐలో మంగళవారం ఉదయం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ సుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీలో సిసి కెమెరాల తయారీ విభాగంలో ఉద్యోగం కోసం పది, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బిటెక్ విద్యార్థులు అర్హులన్నారు. ఉచిత బస్సు, భోజన సౌకర్యం ఉంటున్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే విద్యార్థులు తమ ఆధార్, పాన్ కార్డ్, బ్యాంకు పాస్‌బుక్, విద్యార్హత సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలు, 2 పాస్‌పోర్ట్ ఫోటోలు తీసుకురావాలన్నారు. మండలంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుబ్బారావు కోరారు.

## నేడు వయోవృద్ధులు, విభిన్నప్రతిభావంతుల గుర్తింపు

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

సింహాద్రిపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో విభిన్నప్రతిభావంతులు, వయో వృద్ధుల గుర్తింపు శిబిరం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఐదులో అర్హులకు సహాయ పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. చేతి కర్రలు, వినికిడి యంత్రాలు, బ్యాటరీ ట్రై సైకిల్స్, తదితర వాటిని ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గండి క్షేత్రానికి రూ.19.50 లక్షల ఆదాయం

**ప్రజాశక్తి - చక్రాయపేట**

రెండవ శ్రావణ శనివారం పురస్కరించుకుని గండి క్షేత్రానికి భక్తుల నుంచి రూ.19 లక్షల 50వేల 838 ఆదాయం వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ జి.వెంకటసుబ్బయ్య, దేవస్థాన చైర్మన్ కావలి కృష్ణతేజ తెలిపారు. ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజా స్వాములు ఆంజనేయ స్వామిని ప్రత్యేక అలంకరణ చేశారు. శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఎర్రగుంట్ల మండలం సున్నపురాళ్ల పల్లె గ్రామానికి చెందిన డి.హరీష్ ధర్మపత్ని బ్రాహ్మణి రూ.50,116, అనంతపురం జిల్లా నార్పల గ్రామానికి చెందిన ఎమ్.రాహుల్‌రెడ్డి ధర్మపత్ని అనుపారెడ్డి రూ.50,116 నగదు అందజేశారు. దేవస్థానంలోని వివిధ సేవల ద్వారా కలిపి రూ.19,50,838.00 ఆదాయం చేకూరినట్లు వివరించారు.

**అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ..**

శ్రావణమాస ఉత్సవాలు పురస్కరించుకుని ఆదివారం గండి ఆంజనేయ స్వామిని ఎమ్మెల్సీ రాం గోపాల్‌రెడ్డి ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు కేసరి స్వామి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ గండి క్షేత్రంలో పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. మాజీ ఎంపీటీసీ జీవీ రమణ, ఎస్‌పి జయచంద్రారెడ్డి, కావలి భాను, పోతిరెడ్డి శివ పాల్గొన్నారు.


గండి అంజన్న సన్నిధిలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

# క్రైం కార్నర్

## తొమ్మిది ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మండల పరిధిలోని సమీప అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న తొమ్మిది ఎర్రచందనం దుంగలను ఆదివారం తెలుగుగంగాయమున స్వాధీనం చేసుకున్నారు. వాటితోపాటు వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి కారును కూడా స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఖాజీపేట అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టేందుకు వెళుతుండగా పత్తూరు సమీపంలో శ్మశానం వద్ద దుంగలు తరలించేందుకు సిద్ధం చేస్తుండగా గమనించి పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. అరెస్టు చేసిన వ్యక్తిని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు.



అరెస్టయిన నిందితుడితో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

# కుంటను తలపిస్తున్న పల్లవోలు ప్రధాన రహదారి

**ప్రజాశక్తి - చాపాడు**

మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై మురుగు కాలువ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై నిలుస్తూ ప్రయాణికులకు, గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారుతోంది. ముఖ్యంగా సచివాలయానికి వెళ్లే మార్గం వద్ద చిన్నపాటి వర్షానికి కూడా నీరు వచ్చి నిలుస్తున్నది. మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారి ఏర్పాటు చేసిన సమయంలో గ్రామాల వద్ద మురుగు కాలువలను ఏర్పాటు చేశారు. విశ్వనాథపురం, చాపాడు, పల్లవోలు గ్రామాల్లో కూడా ఏర్పాటు చేశారు. అయితే వీటిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో వర్షపు నీరు గ్రామంలో నిలుస్తున్నది. చాపాడులో కూడా మురుగు కాలువ పూర్తిగా వ్యర్థ పదార్థాలతో నిండడంతో నిరుపయోగంగా మారింది. పల్లవోలు గ్రామంలో గతంలో పంచాయతీ నిధులతో మురుగు కాలువలో పూడికతీత చేపట్టారు. కాలువ గ్రామం చివరి వరకు ఏర్పాటు చేయకపోవడంతో కాలువలో ప్రయాణించిన నీరు రోడ్డుపైన ఉంటోంది. సచివాలయం, రైతు సేవా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడీలకు వెళ్లే మార్గాన వర్షపు నీరు నిలుస్తోంది. ఈ పరిస్థితుల్లో అధికారులకు, ప్రజలకు సమస్య ఉత్పన్న మవతోంది. ఈ మార్గాన అంకాలమ్మ దేవాలయం ఉండ డంతో నిత్యం భక్తులు వెళుతుంటారు. వర్షపు నీరు నిలిచి మురికి గుంత ఏర్పడ డంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమ స్యను పరిష్కరించాలని ప్రజలు



మురుగు కాలువ లేక రోడ్డుపై నిలిచిన వర్షం నీరు (ఫైల్ ఫొటో)

# ట్రిపుల్‌ఐటి అధికారులపై ఎమ్మెల్సీ అసహనం

## అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం : ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

**ప్రజాశక్తి - వేంపల్లె**

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటిల్లో విద్యార్థులకు అక్షయపాత్ర సంస్థ ద్వారా త్వరలో నాణ్యమైన భోజనాన్ని అందించనున్నట్లు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలోని రెండు మెస్‌ల్లో పురుగుల భోజనం పెడుతున్నారని శనివారం రాత్రి విద్యార్థులు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆదివారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటిని సందర్శించారు. డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్‌తోపాటు ఆయా శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్సీ విద్యార్థులకు భోజనం అందించే మెస్‌లను తనిఖీ చేశారు. మెస్‌ల తనీఖీల్లో అవినీతి, అపరిశుభ్రత కనిపించడంతో నిర్వాహకులపై, అధికారులపై ఎమ్మెల్సీ అసహనం వ్యక్తం చేశారు. మెస్‌ల వద్దనే సిబ్బంది యూరిన్ చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అధికారులు కూడా అప్పుడప్పుడు పరిశీలిస్తుండాలని సూచించారు. మెస్‌ల వద్ద చేతులు శుభ్రం చేసుకునే ప్రాంతం అపరిశుభ్రంగా ఉందని విద్యార్థులు ఎమ్మెల్సీకి ఫిర్యాదు చేశారు. అక్కడికెళితే తిన్నది వాంతికి అవుతోందని తెలిపారు. విద్యాబోధన, సౌకర్యాలపై ఎమ్మెల్సీ విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల నిరసన పత్రికలు, ప్రసార సాధనాల్లో రావడంతో విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు ఆకస్మిక తనిఖీకి వచ్చినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నట్లు తన పరిశీలనలో తేలిందన్నారు. రేషన్ బియ్యం పాలిష్ కొట్టించి వాడుతున్నారని తెలిపారు. పాలలో నీళ్లు ఎక్కువగా కలపడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ఉచితంగా అన్నం పెడుతున్నట్లు మెస్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదేశాలు వచ్చే వరకు అవినీతికి పాల్పడుతున్న మెస్ నిర్వాహకుల బిల్లులను ఆపాలని డైరెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. అధికారుల పర్యవేక్షణలేక కాంట్రాక్టర్ల అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయినట్లు తెలుస్తోందన్నారు. ఈనెల చివరి నుంచి అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా విద్యార్థులతో నాణ్యమైన భోజనం సరఫరా చేసే కార్యక్రమాన్ని అన్ని ట్రిపుల్‌ఐటిల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ వెంట మాజీ దేవస్థాన ఇన్‌ఛార్జి పోతిరెడ్డి శివ, కావలి భానుకిరణ్, ట్రిపుల్‌ఐటి అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటాం

**అపరిశుభ్రతగా ఉన్న వంట గదికి తాళాలు : ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి హరిత**

ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటి మెస్‌లో ఉన్న ఆహార, ముడి సరుకులను ల్యాబ్‌కు పంపామని, ఆ రిపోర్ట్ ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొంటామని ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి హరిత పేర్కొన్నారు. ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటిలో పురుగుల అన్నం పెట్టుతున్నారని విద్యార్థులు నిరసన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం ఆమె పరిశీలించారు. మెస్ పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. తయారు చేసిన భోజనాన్ని, కూరలను పరిశీలించారు. మెస్‌లో ఉన్న ముడి సరుకులను పరిశీలించి సీజ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ల్యాబ్ రిపోర్టును కలెక్టర్, ఆర్జీయూకేటీ యాజమాన్యానికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, ట్రిపుల్ ఐటి అధికారులు పాల్గొన్నారు.


ఆహారాన్ని తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి హరిత

# మైదుకూరులో ఎక్కడి చెత్త అక్కడే..


కడప రోడ్డులో అధ్వానంగా ఉన్న వ్యర్థపదార్థాలు

**ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)**

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి నెలలో మూడవ శనివారం ప్రచారం నిర్వహించి ఆ తర్వాత గాలికి వదిలేస్తున్నారు. వ్యర్థ పదార్థాలు ఎక్కడ పడితే అక్కడే దర్శనిమిస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ అమలుకు అధికారులు తూట్లు పొడుస్తున్నారు. అందుకు నిదర్శనం మైదుకూరు పట్టణంలోని హైస్కూల్ ప్రక్కన రోడ్డుపై ఆదివారం దర్శన మిస్తున్న అపరిశుభ్రతే. మున్సిపల్ కార్మికులు ప్రతి రోజూ వ్యర్థ పదార్థాలను తొలగించడం లేదు. ఈ నేపథ్యంలో అపరిశుభ్రత నెలకొంటోంది. వ్యర్థ పదార్థాలు వేసే తొట్టి పూర్తిగా నిండడంతో చెత్తంతా రోడ్డుపైకి చేరింది. మార్కెట్ సమీపంలో కూడా పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. మున్సి పాలిటీ పరిధిలోని కాలనీల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. సిబ్బంది కొరత అధికంగా ఉండడం, డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉండడానికి ప్రధాన కారణం. ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమిస్తే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ప్రజలకు కూడా క్రమం తప్పకుండా పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. ప్రతి మూడవ శనివారం అధికారులు తూతూ మంత్రంగా అవ గాహన కార్యక్రమాన్ని నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

## 8లోపు స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాశక్తి - చక్రాయపేట**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం గండిక్షేత్రంలో స్పాట్ అడ్మిషన్లకు ఈనెల 8వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో ఎస్‌సి సీట్లు 22 ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎస్‌సి సీట్లు 6, బిసి సీట్లు 2 ఉన్నాయని ప్రిన్సిపల్ వివరించారు. ఆసక్తిగల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**ప్రజాశక్తి - చాపాడు**

గ్రామాల్లో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న పుస్తక నిక్షిప్త కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జె.శివశంకర్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని లక్ష్మీపేట గ్రామంలో ఆదివారం పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జె.శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలో నక్కలదిన్నె, గుంత చియ్యపాడు, లక్ష్మీపేట గ్రామాల్లో పుస్తకాలను, వార్తా పత్రికలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పుస్తక నిక్షిప్త కేంద్రం పర్యవేక్షకురాలు హరిత దేవి, ప్రజలు పాల్గొన్నారు.


లక్ష్మీపేటలో రికార్డులను తనిఖీ గ్రంథాలయ అధికారి

# గండికోటలో పర్యాటకుల సందడి



చైనా పర్యాటకులకు గ్రాండ్ కెన్యాన్ ఆఫ్ ఇండియాను చూపిస్తున్న కానిస్టేబుల్ సురేష్‌బాబు

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

గత నెల 14 గండికోటలో విద్యార్థిని హత్య జరిగిన తర్వాత పర్యాటకుల సంఖ్య కొద్దిరోజులు తగ్గింది. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన అనంతరం ఆదివారం కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచే కాక చైనా నుంచి గండికోటకు పర్యాటకులు విచ్చేశారు. గండికోట కెన్యాన్ భారత దేశ గ్రాండ్ కెన్యాన్ అని చెప్పుకుంటున్న తరుణంలో ఇలా చైనా దేశానికి చెందిన పోచ్ని క్సింగెన్ తన స్నేహితుడితో కలిసి గండికోట పర్యాటక ప్రాంతానికి స్నేహితుల దినోత్సవం సందర్భంగా విచ్చేశారు. ఇక్కడ వారు చాలా సంతోషంగా గడిపారు. గత నెల 25న ఉత్తరప్రదేశ్‌కు చెందిన సౌమ్య తివారి రీల్ కోసం ఒంటరిగా రావడం తెలిసిందే. ఈ తరుణంలో డిఎస్‌పి వెంకటేశ్వర రావు, సిఐ లింగప్ప ఆదేశాల మేరకు అక్కడ పని చేస్తున్న కానిస్టేబుల్ సురేష్ బాబు పర్యాటకులను అప్రమత్తం చేశారు. అంతేకాక అనుకూల సమయంలో పోలీసులకు టోల్ ఫ్రీ 100, 112 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇలానే ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. చైనా పర్యాటకులు కానిస్టేబుల్ సురేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.




రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాఠశాల డైరెక్టర్ చేతన్‌రెడ్డి

## రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలకు శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు

**ప్రజాశక్తి - వేంపల్లె**

రాష్ట్రస్థాయిలో జరిగే బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు శ్రీచైతన్య హైస్కూల్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్ చేతన్‌రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీచైతన్య హైస్కూల్ ఆవరణలో ఆదివారం రాష్ట్రస్థాయిలో జరిగే బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను చక్రపాణిరెడ్డి, డైరెక్టర్ చేతన్‌రెడ్డి అభినందించారు. కడప మున్సిపల్ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయికి అరుణ్‌కుమార్‌రెడ్డి, భారత్‌రెడ్డి, మనోజ్‌కుమార్, అన్వేష్ రెడ్డి, యోగేంద్ర, తేజ రామ్‌చరణ్ అనే విద్యార్థులు ఎంపికైనందుకు చాలా గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలు పిఠాపురంలోని ఒబిఎస్ పాఠశాలలో జరుగుతున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల్లో విద్యార్థులు రాణించేలా శిక్షణనిచ్చిన పిఇటి కృష్ణప్రసాద్‌ను కూడా అభినందించారు.


సమావేశంలో మాట్లాడుతున్న సందుల నాగశివారెడ్డి, నాయకులు

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ముఖ్యమంత్రి చంద్రబాబు రైతన్నల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని మండల టిడిపి సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఖాజీపేటలో కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టేం రాములు యాదవ్, మండల ఐటీడీపీ నాయకులు చిత్రాలు ఏసుపాదంతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకూ నగదు జమ అయిందన్నారు. సూపర్‌సిక్స్ హామీల పథకాల్లో భాగంగా ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం నెరవేర్చడానికి కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం సహకరించకపోయినా చెప్పిన సమయానికి కాస్త అటుఇటుగా ప్రతి హామీని నెరవేరుస్తున్నారని వివరించారు. ఇప్పటికే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ల పెంపు వంటి సంక్షేమ పథకాలతోపాటు ఈనెల 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ పథకానికి శ్రీకారం చుట్టనుందన్నారు. ప్రతిపక్షాలు కూడా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం అర్థరహితమని వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలో సాగునీటి విషయమై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆధ్యాత్మికవేత్త నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కసనూరులో పులివెందుల భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త కోడూరు జానకిరామ శర్మ, కుమారి యడుగురి హన్సికరెడ్డి, భాగవతులు బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## రాయల్ కాపునాడు రాయలసీమ యూత్ అధ్యక్షుడిగా రాచనేని మధు

**ప్రజాశక్తి - చక్రాయపేట**



రాయల్ కాపునాడు రాయలసీమ యూత్ అధ్యక్షుడిగా మండలంలోని కొండవాండ్లపల్లె గ్రామానికి చెందిన రాచనేని మధును నియమించారు. రాయల్ కాపునాడు అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, యూత్ అధ్యక్షుడు కావలి కృష్ణతేజ నియమించినట్లు తెలిపారు. కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు. తన సేవా కార్యక్రమాలు గుర్తించి ఈ బాధ్యత అప్పగించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపు, బలిజ, తెలగ, ఒంటరి, మున్నూరు కాపు కులస్తుల హక్కుల కోసం తన వంతు పోరాటం కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ పదవి పొందేందుకు తోడుగా నిలిచిన నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## 14 వరకు ఖరీఫ్ పంటల బీమా చెల్లించొచ్చు

**ప్రజాశక్తి - చాపాడు**

ఖరీఫ్ పంటల బీమా నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం ఈనెల 14వ వరకు గడువు పొడిగించిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ దేవి పద్మలత సూచించారు. సాగుచేసిన పసుపు, ఉల్లి, కంది, వరి, మినుము, జొన్న, మొదలగు పంటలకు బీమా చేసుకునే అవకాశం ఉందన్నారు. పసుపునకు ఎకరాకు రూ.180, జొన్నకు ఎకరాకు రూ.38, మినుము రూ.38, ఉల్లికి రూ.90, వరి ఎకరాకు రూ.84, కందికి ఎకరాకు రూ.36 రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. పంట నమోదును తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలో ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకంతో నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## ఎద్దుల ఈశ్వరరెడ్డి ఆదర్శప్రాయుడు

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

మాజీ ఎంపీ ఎద్దుల ఈశ్వరరెడ్డి యువతకు ఆదర్శప్రాయుడని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పాత బస్టాండ్‌లో ఆదివారం ఉదయం కమ్యూనిస్టు నేత ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి 39వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి మొదటిసారిగా పార్లమెంటులో ఎర్రజెండా ఖ్యాతిని నిలిపారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని మన నియోజకవర్గంలో ఎంతోమంది రాజకీయాలలోకి వచ్చారని పేర్కొన్నారు. పెద్దముడియం మండలం పెద్దపసుపుల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి తనకున్న భూమిని సైతం పేదలకు పంచిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు మిడుతూరు ప్రసాద్, సుబ్బారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి సంబంధీకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి